లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి చేయాలి

మాట్లాడుతున్న జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, డిసెంబర్ 2: సింగరేణి యాజమాన్యం నిర్ణయించిన లక్ష్యం ప్రకారం అన్ని గనుల్లో బొగ్గు ఉత్పత్తి కోసం కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికుల గైర్హాజరు శాతాన్ని తగ్గించేందుకు గనుల వారీగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఎల్ యంత్రాల పని గంటలు పెంచాలని, ముఖ్యంగా పని స్థలాల్లో రక్షణ చర్యలు తీకోవాలని ఆయ గనుల మేనేజర్లను జీఎం ఆదేశించారు. ఏరియాలో గడిచిన నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 441 లక్షల టన్నులకు గాను 3.80 లక్షల టన్నులు సాధించినట్లు చెప్పారు. బొగ్గు రవాణా కూడా 141 లక్షల టన్నలకు 2.70 లక్షల టన్నులు చేసినట్లు తెలిపారు. కారుణ్య నియామకాల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కేటీకే- 3వ ఉపరితల గని కోసం భూ సేకరణ పనుల్లో వేగం పెంచామన్నారు. సమావేశంలో అధికార ప్రతినిధి మారుతి పాల్గొన్నారు.

ప్రజా దివస్‌కు వచ్చిన వారితో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్‌ఖరే

మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

కృష్ణకాలనీ, డిసెంబర్ 2: సమాజంలో జరుగుతున్న వివిధ రకాల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించగా 18 మంది నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపిగ్గా విని, చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వం వహించొద్దని పోలీసులకు సూచించారు.

ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తులు

కృష్ణకాలనీ, డిసెంబర్ 2: జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఒప్పంద ఉపాధ్యాయులుగా నియమించడానికి సంబంధిత సబ్జెక్టు ఖాళీలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 18 ఏండ్లకు పైబడి 40 ఏండ్ల లోపు ఉండాలన్నారు. స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మంగపేట, డిసెంబర్ 2 : మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన నన్నెబోయిన సాంబయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో ఇంట్లోని వస్తువులు, బియ్యం కాలిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీ ఎన్నిక

మంగపేట, డిసెంబర్ 2 : ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ మండల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కల్తీ సత్యం, ఉపాధ్యక్షుడిగా గుమ్మడి సారయ్య, ప్రధాన కార్యదర్శిగా తోలెం రామకృష్ణ, కోశాధికారిగా గడ్డం రూపేశ్, కార్యవర్గ సభ్యులుగా అల్లె మోహన్‌రావు, ఏడూళ్ల వీరేశం, గండగాని రాంమూర్తి, బానపల్లి రమణయ్య, బోదెబోయిన శ్రీనివాస్, దాసరి వెంకటేశ్వర్లు, ఇరుప లక్ష్మీనర్సు, సోయం బాలు, గట్టికొప్పుల రాధిక, వంకయాల స్రవంతి ఎంపికయ్యారు.

సీఎం కప్ పోటీల్లో పాల్గొనాలి

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 2 : మండలస్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో విద్యార్థులను కోరారు. 7,8 తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా దరఖాస్తు చేసుకునేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు.

తాడ్వాయి : వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

విస్తృతంగా పోలీసుల తనిఖీలు

మంగపేట/ తాడ్వాయి/ మల్లూర్/ టేకుమట్ల, డిసెంబర్ 2 : చెల్పాక ఎన్ కౌంటర్ నేపథ్యంలో పోలీసులు గోదావరి ఫెర్రీ పాయింట్లు, గొత్తికోయ గూడేలు, ప్రధాన రహదారి వెంట వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో పోలీసులు సోదాలు చేస్తున్నారు. సోమవారం మంగపేట, తాడ్వాయి, మల్లూర్, టేకుమట్ల మండలాల్లో ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్, ఇతర ఎస్సైల ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల పూర్తి వివరాలు తెలుసుకొని పంపించారు. గూడేల వైపు ఎవరైనా కొత్తవారు వచ్చి ఆశ్రయం తీసుకుంటున్నారా? అనే కోణంలో పోలీసులు పరిశీలిస్తున్నారు. మావోయిస్టులకు ఆశ్రయం కల్పిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తృణధాన్యాలు ఆరోగ్యానికి మేలు

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

కలెక్టరేట్‌లో చెల్పూర్ మహిళలు ఏర్పాటు చేసిన తృణ ధాన్యాల కౌంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

కృష్ణకాలనీ, డిసెంబర్ 2 : తృణ ధాన్యాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో చెల్పూర్ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన తృణ ధాన్యాల కౌంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తృణ ధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఐడీవోసీ కార్యాలయంలో అన్ని వేళల్లో కౌంటర్ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మిల్లెట్స్‌తో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా నేడు అంబేద్కర్ క్రీడా మైదానం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించనున్న 2కే రన్‌ను విజయవంతంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రజలు ఉదయం 8 గంటలకు మైదానికి చేరుకోవాలన్నారు. ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రతి శాఖకు షెడ్యూల్ ఇచ్చారని, దాని ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన దివ్యాంగుడిని పింఛన్ వసుందా అని కలెక్టర్ ఆప్యాయంగా పలకరించారు. పింఛన్ వస్తుందని, ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం అందించాని కోరాగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 35 మంది దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

గ్రామ స్థాయి పర్యటన ఎంతో ఉపయోగం

కేంద్ర ప్రభుత్వ సెక్షన్ అధికారులకు పథకాల అమలుపై గ్రామ స్థాయి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాకు 10 రోజుల పర్యటకు వచ్చిన ఆరుగురు సభ్యుల కేంద్ర సెక్షన్ అధికారుల బృందం కాటారం, రేగొండ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, పార్కులు, డంపింగ్ యార్డులను పరిశీలించినట్లు చెప్పారు. పర్యటన పూర్తి చేసుకున్న వారితో సోమవారం కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో గమనించిన అంశాలు, పర్యటనను అడిగి వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, ఆర్డీవో మంగీలాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తూకంలో కోతలు పెడితే చర్యలు తప్పవు

చిట్యాల, డిసెంబర్ 2 : ధాన్యం తూకంలో కోతలు పెడితే చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ అన్నారు. సోమవారం రాత్రి ఆయన మండలకేంద్రంలోని కైలాపూర్ గ్రామ శివారు శ్రీ లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. రైస్ మిల్లులో ధాన్యం కోతలు పెడుతున్నారనే సమాచారం మేరకు మూడు గంటలపాటు తనిఖీలు చేపట్టినట్లు డీఎస్‌వో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ సెంటర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతుకు కావాల్సిన ట్రక్ షీట్ ఇచ్చి కేంద్రాల నుంచి లారీల్లో ధాన్యాన్ని రైతుకు సంబంధం లేకుండా మిల్లులకు తరలించాలన్నారు. రైతులు కూడా నేరుగా మిల్లుల వద్దకు తీసుకెళ్లకుండా ఐకేపీ సెంటర్ల వద్దకే తీసుకెళ్లాలన్నారు. అలా తీసుకెళ్లడం వల్ల మ్యాచర్ 17 మించి రావడం వల్లే కోతలు విధించేందుకు కారణమవుతుందన్నారు. ఇందు కోసం రైస్ మిల్లర్లు తమ గేట్ల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మిల్లులో సోమవారం వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసి తూకం వేయాలని, మరుసటి రోజు నుంచి వచ్చే ధాన్యానికి నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎం రాములు, ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, తహసీల్దార్ హేమ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న మిల్లులను సీజ్ చేయండి

ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి/చిట్యాల, డిసెంబర్ 2: ఒక్కో బస్తాకు 40.650 కేజీలు మాత్రమే ధాన్యం తూకం వేయాలని, 42, 43 కేజీలు వేసి రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేసి, యజమానులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను ఆదదేశించారు. సోమవారం ఆయన మొగుళ్లపల్లి మండలం రంగాపురం, ముల్కలపల్లి, పర్లపల్లి, పెద్దకోమటిపల్లి, కొర్కిశాల, ఆకినపల్లి, మొట్లపల్లి, మెట్టుపల్లి, పిడిసిల్ల, మేదరమెట్ల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు, చిట్యాల మండలం నవాబుపేట రెవెన్యూ శివారు శాంతినగర్ సమీపం నుంచి టేకుమట్ల మండల కేంద్రం వరకు ప్రధాన రహదారిపై ఉన్న మూడు హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. మెట్టుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం ఎక్కువ తూకం వేస్తున్నారని అక్కడి పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లయ్ డీఎం, డీసీఎస్‌వోలకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసినా, మిల్లర్లు కోత విధించినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, భవనాలశాఖ ఆధ్వర్యంలో విడుదలైన రూ.2కోట్లతో లోలెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్‌గా నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, మొగుళ్లపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, కటంగురి రాంనర్సింహ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, బండి సుదర్శన్ గౌడ్, తక్కళ్లపల్లి రాజు, పోలినేని లింగారావు, నడిగోటి రాము, చిట్యాల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కామెడీ రత్నాకర్‌రెడ్డి, నాయకులు పువ్వాటి వెంకటేశ్వర్లు, గజ్జి రవి, అల్లకొండ కుమార్ పాల్గొన్నారు.

ములుగు నర్సింగ్ కాలేజీ ప్రారంభంలో పాల్గొన్న కలెక్టర్ దివాకర, ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది

వర్చువల్‌లో నర్సింగ్ కాలేజీల ప్రారంభం

ములుగురూరల్/ గణపురం, డిసెంబర్ 2 : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి వర్చవల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ములుగు మెడికల్ కాలేజీలో వీసీ ద్వారా కలెక్టర్ దివాకర, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధా, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి పాల్గొని నర్సింగ్ కాలేజీని ప్రారంభించారు. భూపాలపల్లి వైద్య కళాశాలలో కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాలలో 60 సీట్లు కేటాయించగా 45 మంది విద్యార్థులు ఇప్పటికే జాయిన్ అయ్యారని తెలిపారు. అనంతరం మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాన్ గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ క్లినిక్‌ను ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌వర్మ ప్రారంభించారు. ప్రతి మంగళవారం థర్డ్ జెండర్స్‌కు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ప్రసాద్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

పోషకాలతో కూడిన భోజనం అందించాలి

విద్యా కమిషన్ సభ్యుడు విశ్వేశ్వర్‌రావు

వెంకటాపూర్ : ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు

వెంకటాపూర్/ ములుగు రూరల్, డిసెంబర్ 2 : విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందించాలని విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, వెంకటాపూర్ మండలకేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల, జవహర్‌నగర్ రలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మెనూ ఆధారంగా విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. కూరగాయలు, కిరాణా సరుకులు, వంట నూనె, పండ్లు, భోజన సామగ్రి అందించడంతో పాటు నాణ్యత పాటించాలన్నారు. వంటగది, డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. దోమలు, కీటకాలు సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు ఆయన కలెక్టరేట్‌లో కలెక్టర్ టీఎస్ దివాకర ఇతర అధికారులతో గురుకులాల నిర్వహణపై సమీక్షించారు. ఆయన వెంట డీఈవో పాణిని, డీడీ పోచం, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, డీసీఈబీ కార్యదర్శి సూర్యనారాయణ ఉన్నారు.

గ్రామసభ తీర్మానం మేరకే పనులు చేపట్టాలి

తాడ్వాయి, డిసెంబర్ 2 : మేడారంతో పాటు జాతర పరిసరాల్లో చేపట్టే పనులను పెసా గ్రామసభ తీర్మానం మేరకే చేపట్టాలని సమ్మక్క పూజారి సిద్దబోయిన నర్సింగారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మేడారంలో మాట్లాడారు. జాతర పరిసరాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఏజెన్సీ ప్రాంతంలో పెసా గ్రామసభ తీర్మానాల తర్వాత పనులు జరగాల్సి ఉండగా వివిధ శాఖల అధికారులు వారికి అనుకూలంగా ఉన్న వారికి పనులను అప్పగిస్తున్నారని ఆరోపించారు. గ్రామసభ తీర్మానం లేకుండానే పనులను ఎలా చేపడుతారని అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రతి పనిని గిరిజనేతరులే చేపడుతున్నారని, దీంతో ఆదివాసీ యువత ఆర్థికంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

జిట్రేగి కలప పట్టివేత

కాటారం, డిసెంబర్ 2 : మండలంలోని బస్వాపూర్ సమీపంలో జిట్రేగి కలప తరలిస్తున్న వాహనాన్ని ఆదివారం రాత్రి పట్టుకున్నట్లు పలిమెల ఎఫ్ఆర్వో నాగరాజు సోమవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహాముత్తారం మండలం మాదారం అడవుల నుంచి జిట్రేగి దుంగలను వాహనంలో తరలిస్తున్నారనే సమాచారం వచ్చిందన్నారు. దీంతో లెంకలగడ్డ సెక్షన్ అధికారి రాజేందర్, అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బందితో కలిసి మాదారం వద్ద మాటు వేశారు. స్మగ్లర్లు వాహనాన్ని వేరే దారిలో తరలిస్తుండగా కాటారం, పెగడపల్లి రేంజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్మగ్లర్లు తప్పించుకొని వెళ్తుండగా బస్వాపూర్ వద్ద పట్టుకున్నారు. సంఘటనా స్థలం వద్ద గొల్లబుద్దారం, గొర్లవీడు గ్రామాలకు చెందిన ఇద్దరు ఉండగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం కాటారం పోలీస్టేషన్లో సేఫ్ కస్టడీ కోసం అప్పగించినట్లు ఎఫ్ఆర్వో తెలిపారు. సుమారు రూ.2.50 లక్షల విలువైన 24 దుంగలు ఉండగా కలపతో సహా వాహనాన్ని సీజ్ చేసి మహదేవపూర్ కలప డిపోకు తరలించనట్లు ఆయన వెల్లడించారు.

కలప దుంగల వాహనంతో అటవీ అధికారులు, సిబ్బంది

రాములోరి తలంబ్రాలకు వరి కోత

గణపురం, డిసెంబర్ 2 : సీతారాముల కల్యాణ మహోత్సవానికి అవసరమయ్యే తలంబ్రాలను తయారు చేసేందుకు సోమవారం చెల్పూర్‌లోని రామదాసు తిరుపతమ్మ, తిరుపతి దంపతులు పూజలు చేసి వరి కోతను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా తలంబ్రాలకు అవసరమయ్యే బియ్యం సేకరించేందుకు తమ పొలంలో భద్రాచలం ఆలయంలో పూజలు నిర్వహించిన ధాన్యాన్ని పండిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సహకారంతో గోటితో తలంబ్రాలు తీసి భద్రాచలం ఆలయానికి పంపిస్తామన్నారు. భక్తులు సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, హనుమంతరావు, తిరుమలేశ్, తిరుపతిరావు, శ్రీపతి శ్రీనివాస్, అంకిరెడ్డి రవి, వెంకన్న, గోపి, కొమ్మిడి రజిత, తోకల భారత, బోళ్ల రమాదేవి, కొత్త పద్మ, సరస్వతి పాల్గొన్నారు.

వరి కోతకు ముందు పూజలు చేస్తున్న భక్తులు

దుండగులపై చర్యలు తీసుకోవాలి

ఏటూరునాగారం, డిసెంబర్ 2 : మండలకేంద్రంలోని వై జంక్షన్‌లో స్వరాజ్య పాదయాత్ర శిలఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత ఏడాది జనవరి 5న పాదయాత్ర శిలఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ వరంగల్ రీజియన్ ఇన్‌చార్జి సుమన్ తెలిపారు. శిలాఫలకం ఏర్పాటు చేసిన స్థలంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్, నాయకులు సురేశ్, శేఖర్, చిరంజీవి, అన్వేశ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

కృష్ణకాలనీ, డిసెంబర్ 2 : భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని టీజీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి, జంగేడు, కాసింపల్లిలోని అంగళ్లను బహిరంగ వేలం వేసి మున్సిపల్ ఆదాయాన్ని పెంచాలని తాము కలెక్టర్‌కు వినతులు ఇవ్వగా, ఆయన వెంటనే వేలం వేయాలని కమిషనర్‌ను ఆదేశించారన్నారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అంగడిలను వేలం వేయకుండా తక్కువ రేట్లకు తీసుకొని బ్లాక్ మార్కెట్ దందా చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నా కమిషనర్, రెవెన్యూ అధికారులు మద్దతు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. వెంటనే కమిషనర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ రేణిగుంట్ల మహేశ్‌మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీశ్‌మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శీలపాక హరీశ్ మాదిగ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కృష్ణకాలనీ, డిసెంబర్ 2: మున్సిపల్ పరిధి 11కేవీ జంగేడు రూరల్ ఫీడర్‌పై లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించనున్నందున నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి టౌన్ ఏఈ విశ్వాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దకుంటపల్లి, పులిరామయ్యపల్లి, గండ్రపల్లి, మహబూబ్‌పల్లి, పిల్లోనిపల్లి గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

మొగుళ్ళపల్లి, డిసెంబర్ 2 : రౌడీ షీటర్లు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఎస్సై అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్లో ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలను బెదిరింపులకు గురి చేసినా, అక్రమ వసూళ్లకు పాల్పడినా, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా బెదిరిపులకు పాల్పడితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకొని బైండోవర్ చేస్తామన్నారు.

లక్ష్మీ బరాజ్‌కు 30,100 క్యూసెక్కుల వరద

మహదేవపూర్, డిసెంబర్ 2 : లక్ష్మీ (మేడిగడ్డ)బరాజ్ కు వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం బరాజ్ ఇన్ ఫ్లో 30,100 క్యూసెక్కులు రాగా, మొత్తం గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం వరద ప్రవాహం బరాజ్ రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.50 మీటర్ల ఎత్తులో ఉందని, వరద ప్రవాహం తగ్గే అవకాశం ఉందని భారీ నీటిపారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కాటారం, డిసెంబర్ 2 : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి సోమవారం పరిశీలించారు. స్థానిక ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సౌకర్యాలు, సమస్యలపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, పాఠశాల హెచ్ఎం ఉమారాణి ఉన్నారు.

ఘనంగ